క్లుప్తంగా

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

శ్రీరంగరాజపురం: ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రజా సమస్యల వినతులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తహశీల్దార్ లోకనాథపిళ్లై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ వేదికలో 17 వినతులు వచ్చాయి. అందులో మ్యుటేషన్ 8, శ్మశానానికి దారి కోసం 1, భూసర్వే 3, ఇంటి నిర్మాణానికి పొజిషన్ సర్టిఫికెట్ కోసం 2, పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలని 2, ఇతరుల ఆక్రమణలోని భూమిని తొలగించి హద్దులను చూపించాలని 1 వినతి వచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ సమస్యలు, ధ్రువపత్రాల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమానికి రెవెన్యూ సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

అర్హులైన గ్రామ సర్వేయర్లకు పదోన్నతులివ్వండి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న విలేజ్ సర్వేయర్లు

పాలసముద్రం: సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ల సంఘం ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని విలేజ్ సర్వేయర్లు తహశీల్దార్ అరుణకుమారికి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ జీఓ నెంబర్ 161 ప్రకారం గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 2గా హోదా మార్చి పే స్కేల్‌లో తగిన మార్పులు చేయాలని కోరారు. అర్హులైన అందరికీ పదోన్నతి వచ్చేలా సర్వీస్ రూల్స్‌లో తగిన మార్పులు చేయాలని కోరారు. లేకుంటే శాంతియుతంగా నిరసన చేపడుతామన్నారు. నేటి నుంచి నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం తహశీల్దార్ అరుణకుమారికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మండల పరిధిలోని అని గ్రామ సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

పాడిలో వ్యాధి నివారణ చర్యలు

నింద్ర: పాడి రైతులు తమ పశువులకు వ్యాధి నివారణ చర్యలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారి సంధ్యసౌందర్య అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. ముఖ్యంగా పాడి ఆవులకు పాలదిగుబడి తగ్గడం, జ్వరం, చొంగ కారడం, కుంటడం తదితర లక్షణాలు కనిపిస్తే వైద్య సేవలు అందించాలని కోరారు.

శ్యామప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

పుత్తూరు: డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను సోమవారం స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి కోటకొండ బాబు, నాయకులు గిరి ప్రసాద్, చెన్నకేశవులు, హరిబాబు, సుబ్రమణ్యం, మహాదేవ, రమణరాజు పాల్గొన్నారు.

కార్వేటినగరం కమిటీల నియామకం

కార్వేటినగరం: వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్వేటినగరం మండల కమిటీలను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా మదన్‌కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పెరియస్వామిరెడ్డి, లక్ష్మయ్య యాదవ్, విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా శీను రెడ్డి, చిట్టి, విజయ్‌కుమార్‌రెడ్డి, ధన మొదలియార్, కార్యదర్శులుగా ముని బాబు, శేఖర్, నరసింహ యాదవ్, పురంధర్, రవి, కార్యనిర్వాహక సభ్యులుగా మహేష్, రుతుపమ, కోలా పరంధాం, మురుగన్, కుమార్, ముని మండడి, కుమార్ ఆచారి, కుమార్ రెడ్డి, జనార్ధన్ నియమితులయ్యారు.

మైనారిటీ విభాగం

అధ్యక్షుడిగా రఫీ, ఉపాధ్యక్షులుగా సద్దాం, ముస్తాక్, ప్రధాన కార్యదర్శులుగా ఖాదర్ బాషా, సిరాజ్, అమీనుల్లా, కార్యదర్శులుగా తమిజ్, సర్దార్, వాజీర్, కరీముల్లా, సల్మాన్, మున్నా ఖాన్, బాషా, హమీద్, మహమ్మద్, కార్యనిర్వాహక సభ్యులుగా సాజిద్, సమీర్, రిహాన్, సమీర్, కరీముల్లా, షాబు, షబ్బీర్, షేక్ మస్తాన్ నియమితులయ్యారు.

ప్రచార కమిటీ విభాగం

ప్రచార కమిటీ అధ్యక్షుడిగా ధనశేఖర్, ఉపాధ్యక్షులుగా నందకుమార్ రెడ్డి, సర్వేష్, ప్రధాన కార్యదర్శులుగా నాగరాజు, వంశీ, మురళి, కార్యదర్శులుగా పరదేశి రాజు, రవి కిరణ్, ఢిల్లీ కుమార్, రవి, సుబ్రహ్మణ్యం రాజు, కార్యనిర్వాహక సభ్యులుగా సెల్వరాజ్, జానకిరామ్, రవి, దామర కుమార్‌రెడ్డి, మోహన్, సుబ్రహ్మణ్యం, రవికుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సజ్జకు అనుకూల కాలం

మండల వ్యాప్తంగా భూగర్భ జలాల పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చెరువుల్లో నీరు లేకుండా పోయింది. వ్యవసాయ బోర్లు ఉన్నపళంగా ఎండిపోతున్నాయి. చాలా వాటిలో అరకొర నీరు వస్తోంది. దీంతో వాటి కింద ఏ పంటలు సాగు చేయాలో దిక్కులు తోచని పరిస్థితులు నెలకొన్నాయి. ఎక్కువ పెట్టుబడి పెట్టి పంట వేస్తే ఒకవేళ నీరు రాకపోతే నష్టాలు తప్పవన్న ఆందోళన కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో సజ్జ సాగు అన్నివిధాలా అనుకూలమని మండల వ్యవసాయాధికారి ఢిల్లీ ప్రసాద్ తెలిపారు. సజ్జ సాగుకు సమయం ఇదేనని ఆయన వివరించారు.

– పాలసముద్రం



తిరుమలరాజుపురంలో సజ్జ పంట

భూమిని రెండు, మూడు సార్లు బాగా దుక్కి చేయాలి.ఆఖరి దుక్కిలో నాలుగు టన్నుల పశువుల ఎరువు వేయాలి. ఎకరాకు 1.6 కిలోల విత్తనం సరిపోతుంది. రెండు శాతం(20 గ్రాముల ఉప్పు లీటర్ నీటికి) ఉప్పు ద్రావణంతో విత్తనాన్ని పది నిమిషాలు ఉండాలి. దీనివల్ల ఎర్గాట్ శిలీంధ్ర అవశేషాలు పైకి తేలుతాయి. వాటిని తీసివేయాలి. థైరమ్‌ను కలిపి విత్తనశుద్ధి చేయాలి. ఆ తరువాత విత్తనాన్ని సాళ్ల మధ్య 45 సెంటీమీటర్లు, మొక్కల మధ్య 12-15 సెంటీమీటర్ల దూరం ఉండేలా గొర్రుతో విత్తాలి.

ఎరువుల యాజమాన్యం

సజ్జ పంటకు ఎకరాకు 75 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్‌ఫాస్పేట్, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి. యూరియాను రెండు భాగాలుగా చేసుకుని విత్తే సమయంలో సగభాగం. విత్తిన 25-30 రోజుల మధ్య మిగతా సగభాగం వేయాలి.


సస్యరక్షణ చర్యలు

ఈ సమయంలో సజ్జ పంటకు చీడపీడలు ఆశించే అవకాశం తక్కువ. ఒకవేళ తెగులు సోకినట్లు కనిపిస్తే అలాంటి మొక్కలు ఏరివేయాలి. తెగుళ్ల ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే 2 గ్రాముల మెటలాక్సిల్ లీటర్ నీటికి కలిపి (ఎకరాకు 200 లీటర్ల నీటిలో 400 గ్రాముల మెటలాక్సిల్) జెడ్ లేదా 1 గ్రాము కార్బండిజంను లీటర్ నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. చెదలు నివారణకు ఎనిమిది కిలోల మిథైల్ పెరాథియాన్ పొడిని దుక్కిలో వేసి కలియదున్నాలి. పంట తొలిదశలో మిడతల నివారణకు 5 శాతం కార్బరిల్ పొడిని ఎకరాకు 8-10 కిలోల చొప్పున వేయాలి.

కలుపు నివారణ

పంట విత్తిన 24 నుంచి 48 గంటల్లో అట్రాజిన్ 50 శాతం కలుపు మందును ఎకరాకు 600 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి తేమ ఉన్న సమయంలో పిచికారీ చేయాలి. దీనివల్ల 25 నుంచి 30 రోజుల వరకు ఎలాంటి కలుపు మొక్కలూ పెరగవు. విత్తిన రెండు వారాల్లోగా ఒత్తుగా ఉన్న మొక్కలను తీసివేయాలి. విత్తిన మూడు వారాలకు దంతులతో ఎడసేద్యం చేయడంతో కలుపు మొక్కలను సమర్థవంతంగా నివారించవచ్చు. పైగా సాళ్లలో ఉన్న తేమ మొక్కలకు అందుతుంది.

పంట కోత



సజ్జ పంటలో ప్రధాన కాండపు కంకి మొదటికోతకు వస్తుంది. రెండు నుంచి మూడు దశల్లో కంకులను కోసుకోవాలి. కోతకు వచ్చిన సమయంలో కంకుల్లోని సజ్జగింజ కింద భాగంలో నల్లటి చుక్క కనిపిస్తుంది. మొక్క ఆకులు పసుపు రంగులోకి మారి ఎండినట్లు కనిపిస్తాయి. ఈ దశలో పంటను కోసి నూర్పిడి చేయాలి. గింజలను బాగా ఎండనిచ్చి నిల్వ చేసుకోవాలి.

వెన్ను దశలో సజ్జ పంట

రోజుల

- ఐసీటీపీ 8203రకం: 75–80 రోజులు పంట పూర్తి. దిగుబడి 7–9 క్వింటాళ్లు
- ఐసీటీసీ 221రకం: 80–85 రోజుల పంట.దిగుబడి 9–10 క్వింటాళ్లు
- రాజ్ 171రకం: 80–85 రోజులు పంట పూర్తి. దిగుబడి 9–10 క్వింటాళ్లు
- హెచ్‌హెచ్‌బీ67 రకం: 62–65 రోజుల పంట పూర్తి.దిగుబడి 9–10క్వింటాళ్లు
- ఆర్‌హెచ్‌బీ121 రకం: 80–85 రోజుల పంట పూర్తి.దిగుబడి 11–13క్వింటాళ్లు
- ఐసీఎంహెచ్356 రకం: 80–85రోజుల పంట. దిగుబడి 10–12 క్వింటాళ్లు
- పీహెచ్‌బీ-3రకం: 80–90 రోజుల పంట. దిగుబడి 10–14 క్వింటాళ్లు

మూడు తడులు చాలు



సజ్జ 80-90 రోజుల పంట. మూడు తడులు ఇస్తేచాలు మంచి దిగుబడులు వస్తాయి. 42 డిగ్రీల అధిక వేడిని సైతం తట్టుకుని పంట చేతికొస్తుంది. ఈ సమయంలో పంటలు సాగు చేస్తే తెగుళ్లు సోకే అవకాశం తక్కువ. పైగా పంట నాణ్యతగా ఉంటుంది. అన్ని రకాల సజ్జ విత్తనాలు వెర్రికంకి తెగులును తట్టుకుంటాయి. బెట్ట పరిస్థితులను సైతం అధిగమించి మంచి దిగుబడులు, నాణ్యమైన మేతను ఇస్తాయి. సజ్జ సాగుకు తేలికపాటి, మధ్యరకం నేలలు, ఎర్ర నేలలు, నీరు ఇంకే, మరుగునీటి పారుదల కలిగిన నల్లరేగడి నేలలు అనుకూలం.

– మండల వ్యవసాయాధికారి ఢిల్లీప్రసాద్

చిరుధాన్యాలపై అవగాహన

నింద్ర: మండలంలోని అగరం గ్రామంలో రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కార్యక్రమాన్నిసోమవారం నిర్వహించారు. అదే విధంగా సజ్జ పంట సాగులో యాజమాన్య పద్ధతులపై సూచనలు ఇచ్చారు. విత్తన శుద్ధితో రైతులకు మేలు జరిగే అంశాలను వివరించారు. రైతులు సజ్జ పంటలో కలుపు నివారణ, సస్యరక్షణపై వివరించారు. అనంతరం విత్తన శుద్ధి, మందులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ తులసీరాం, స్థానిక రైతులు పాల్గొన్నారు.

అస్వస్థతకు గురైన పిల్లలకు పరామర్శ



విద్యార్థుల పరిస్థితిపై వైద్యులతో చర్చిస్తున్న డీఈఓ వరలక్ష్మి

విజయపురం: అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పన్నూరు ప్రైవేటు హాస్టల్ విద్యార్థులను డీఈఓ వరలక్ష్మి, ఆర్‌డీఓ భవానీశంకర్ పరామర్శించారు. సోమవారం నగరి ఏరియా ఆసుపత్రికి వెళ్లిన వారు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకొన్నారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని, అస్వస్థతకు కారణమైన అంశాలను కనుగొనేందుకు దృష్టి సారిస్తున్నామన్నారు. అనంతరం హాస్టల్లో పర్యటించి వంట సామగ్రి, వంట గది వద్ద పారిశుధ్యంపై ఆరా తీశారు.

కదలివచ్చిన యువత



దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న యువజన విభాగం సభ్యులు

గంగాధరనెల్లూరు: వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ల వద్ద తలపెట్టిన ఫీజు పోరు నిరసన కార్యక్రమానికి సోమవారం నియోజకవర్గ యువత భారీ సంఖ్యలో హాజరయ్యారు. మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, వైఎస్ఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించి చిత్తూరుకు చేరుకుని ఫీజు పోరులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై నిరసన తెలియజేస్తూ, విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ ఆర్టీఐ విభాగం అధ్యక్షుడు ఢిల్లీకుమార్, గోపి, రుక్మానందరెడ్డి, యువత, విద్యార్థి విభాగం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం.. విద్యార్థులకు శాపం



ఆందోళన చేస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు

- యనమలమంద గ్రామస్తుల ఆందోళన

వెదురుకుప్పం: 8వ తరగతి వరకు నడుస్తున్న పాఠశాలను ప్రస్తుతం 5వ తరగతి వరకు తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విద్యార్థులకు శాపంగా మారిందని యనమలమంద గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయి తగ్గించేలా నిర్ణయం తీసుకోవడంతో సోమవారం గ్రామంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో వంద మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. గతంలో ఒకటి నుంచి 8వ తరగతి వరకు నడిచేదన్నారు. అలాంటి పాఠశాలను స్థాయి తగ్గించి 5వ తరగతి వరకే నిర్వహించేందుకు పరిమితం చేయడంతో నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆళ్లమడుగు జెడ్పీ హైస్కూల్‌కి వెళ్లాల్సి వస్తోందన్నారు. అటవీ ప్రాంతంలో నుంచి బాలికలను పంపించేందుకు ఇబ్బందులు తప్పవన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి పాఠశాలను యథావిధిగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

మామిడి కొనలేం

- జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ వద్ద ఏర్పాటు చేసిన బోర్డు



జైన్ గుజ్జు పరిశ్రమ వద్ద ఏర్పాటు చేసిన బోర్డు

గంగాధరనెల్లూరు: మండల కేంద్రంలోని జైన్ మామిడి గుజ్జు పరిశ్రమలో సోమ మంగళవారాలలో మామిడి కాయలను కొనలేమటూ యాజమాన్యం బోర్డు ఏర్పాటు చేసింది. దాదాపు కర్మాగారం ఎదుట 350 ట్రాక్టర్ల లోడ్ల మామిడి కాయలు వేచి ఉన్నాయని, వాటన్నింటిని అన్‌లోడింగ్ చేయాలంటే దాదాపు రెండు రోజుల సమయం పడుతుందని ఫ్యాక్టరీ యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా మామిడి రైతులలో గుబులు మొదలైంది. ఎన్నో ఇబ్బందులు పడి మూడు, నాలుగు రోజులుగా మామిడి కాయల అమ్మకం కోసం నిరీక్షిస్తున్న ఫ్యాక్టరీ యాజమాన్యం పెట్టిన బోర్డుతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వస్తే తమ పరిస్థితి ఏమిటని, కాయలు మొత్తం రాలిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. వర్షపు చినుకులకు పురుగు పట్టే ప్రమాదం ఎక్కువ అని రైతులు బాధ పడుతున్నారు. ప్రభుత్వం రైతుకు మంచి గిట్టుబాటు ధర కల్పించి సరైన పద్ధతులలో కొనుగోలు చేయకపోతే రైతు కోలుకునే స్థితిలో లేదని అన్నారు. రైతును ఆదుకోవాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల డిమాండ్



నిరసనలో మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు

నగరి: ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు రోడ్డెక్కారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా షామియానా వేసి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తున్నా అవి పరిష్కారం కావడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 3 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. టెక్నికల్ విభాగంలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతం నెలకు రూ.29,200, నాన్ టెక్నికల్ ఉద్యోగులకు జీతం రూ.24,500 అమలయ్యే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. లేదా గత ప్రభుత్వం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు రూ.5,000 పెంచిన విధంగా ఇంజినీరింగ్ ఉద్యోగులకు రూ.6,000 పెంచాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మేరకు సంక్షేమ పథకాలు అమలుచేయాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. మినిమం టైమ్ స్కేల్ వర్తింపచేయాలన్నారు. సీనియారిటీని ప్రామాణికంగా తీసుకొని 6 శాతం ఇంక్రిమెంట్ జీతానికి కలపాలన్నారు. రిటైరైన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు బెనిఫిట్ ఫండ్‌గా రూ.10,00,000, నెలకు రూ.10,000 పింఛను అమలు చేయాలన్నారు. కారుణ్య నియామకాల అమలుకు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. జాతీయ పండుగలు, క్యాజువల్ లీవులు, వారాంతపు సెలవులు పురపాలక సంస్థల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సచివాలయం ఉద్యోగుల నిరసన



వినతిపత్రం అందిస్తున్న సచివాలయం సిబ్బంది

శ్రీరంగరాజపురం: సచివాలయం ఉద్యోగులు సోమవారం మండల కార్యలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సచివాలయం ఉద్యోగులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బదిలీల పేరిట చిన్న ఉద్యోగస్తులైన తమను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. స్థానిక మండలం కాదని జిల్లాలో వేరొక మండలానికి బదిలీ చేయాలని ప్రభుత్వం జీఓ విడుదల చేసిందన్నారు. గత ప్రభుత్వం సచివాలయం ఉద్యోగులను రెండు సార్లు బదిలీ చేసినప్పుడు మండల పరిధిలోనే చేశారన్నారు. అయితే ప్రస్తుతం పక్క మండలాలకు బదిలీలు నిర్వహించడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ప్రస్తుతం ఇచ్చిన జీఓను రద్దు చేసి, పాత జీఓను కొనసాగించాలన్నారు. అనంతరం తహశీల్దార్ లోకనాథపిళ్లై ఎంపీడీఓ మోహన్‌మురళీలకు వినతిపత్రాలు అందించారు.

నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టండి

బంగారుపాళెం: మండలంలోని ఎగువరాగిమానుపెంట పంచాయతీలో ఇంటి పన్ను నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు సోమవారం జేసీ విద్యాధరికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, గ్రామ కార్యదర్శి పంచాయతీ పరిధిలో రూ 2.5 లక్షల వరకు ఇంటి పన్ను వసూలు చేసినట్లు తెలిపారు. అందులో లక్ష రూపాయలు ప్రభుత్వ ఖాతాలో జమచేసి మిగిలిన రూ.1.5 లక్షలు స్వాహా చేసినట్లు తెలిపారు. హౌస్ ట్యాక్స్ నిధులు దుర్వినియోగంపై గ్రామ కార్యదర్శిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

స్థానికులకే ఇంటి పట్టాలివ్వండి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

గంగాధరనెల్లూరు: తమ గ్రామ రెవెన్యూ భూమిలో తమకే ఇంటి పట్టాలివ్వాలని మండల కేంద్రంలోని దళితవాడవాసులు మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు. గంగాధరనెల్లూరులోని ఎస్సీ కాలనీ ప్రజలు ఇంటి పట్టాల మంజూరు కోసం సోమవారం తహశీల్దార్ కార్యాలయానికి భారీగా చేరుకున్నారు. గ్రామంలో వందల కుటుంబాలు ఉన్నాయని, గత ప్రభుత్వంలో దాదాపు 300 కుటుంబాలకు పైగా ఇంటి స్థలాలు మంజూరు చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో అర్హత ఉన్నవారికి ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే గ్రామ రెవెన్యూ పరిధిలోని నల్లరాళ్లపల్లిలో జగనన్న కాలనీకి అనుబంధంగా ఉన్న భూమిలో మరో రెవెన్యూ గ్రామంలోని వారికి పట్టాలు మంజూరు చేయడానికి పూనుకోవడం తగదన్నారు. వేరే గ్రామాల వారికి తమ గ్రామంలో పట్టాలు మంజూరు చేస్తే సహించమని తెలిపారు. ఈ మేరకు ఇన్‌చార్జి తహశీల్దార్ తులసీరామ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామచంద్రన్, దుర్వాసులు, పొన్నుస్వామి, దాము, యేసు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సీపీ అనుబంధ విభాగాల కమిటీలు



నాగరాజు, ధనుంజయరెడ్డి, దేవరాజులురెడ్డి, జగదీశ్‌రెడ్డి

వెదురుకుప్పం: వైఎస్ఆర్ సీపీలో మిగిలిన అనుబంధ విభాగాలకు సంబంధించి మండల కమిటీలను నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి సోమవారం ప్రకటించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కమిటీలను నియమించినట్లు తెలిపారు.

యుజన విభాగం

మండల యువజన విభాగం అధ్యక్షుడిగా కె.గణపతిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా టి.క్రిష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఎం.ప్రేమ్‌చంద్, టి.ప్రభాకర్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులు, కార్యదర్శులుగా ఎ.జయక్రిష్ణ, అనిల్‌యాదవ్, కె.షణ్ముగం, బాలాజీ, బి.సురేష్, కార్యవర్గ సభ్యులుగా బి.వినోద్, ఎస్.గణేష్, సి.మునిరత్నం, ఎస్.కార్తీక్, ఎం.వినోద్‌కుమార్, ఏకాంబరం, జె.వెంకటముని నియమితులయ్యారు.

రైతు విభాగం

రైతు విభాగం మండల అధ్యక్షుడిగా ఎస్.ధనుంజయరెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.చంద్రారెడ్డి, బి.గోవింద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా పి.పట్టాభి రెడ్డి, జి.మునస్వామిరెడ్డి, బి.షణ్ముగరెడ్డి, కార్యదర్శులుగా ఎస్.చంద్రారెడ్డి, కె.క్రిష్ణయ్య, ఎస్.రాజా రెడ్డి, కె.నరసింహారెడ్డి, బి.నాగరాజారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కె.మునిక్రిష్ణారెడ్డి, ఎస్.మురళీ, ఎ.బాలాజీ, ఎం.షణ్ముగం, కె.విద్యాసాగర్, కె.మధు, కె.రాణెమ్మ నియమితులయ్యారు.

విద్యార్థి విభాగం

అధ్యక్షుడిగా ఎస్.జగదీశ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.గురవయ్య, పి.రమేష్, ప్రధాన కార్యదర్శులుగా కె.శేషాద్రి, బి.వివేకానంద రెడ్డి, ఎం.హరికుమార్ రెడ్డి, కార్యదర్శులుగా టి.సురేంద్రబాబు, డి.క్రిష్ణా రెడ్డి, శోభన్‌బాబు, వినోద్‌రెడ్డి, ఎస్.హరికుమార్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎం.శ్రీనివాసులు, హేమాద్రిరెడ్డి, నవీన్, రాజేష్‌రెడ్డి, యుగంధర్, రిగి, పాపన్న నియమితులయ్యారు.

వైఎస్ఆర్‌టీయూసీ

మండల అధ్యక్షుడిగా సి.నాగరాజు, ఉపాధ్యక్షులుగా వడివేలు, ఎం.శివ, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.గోవర్ధన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, బోడెయ్య, ధనుంజయులు, కార్యదర్శులుగా ఎం.రామకృష్ణ, ఎం.శివకుమార్, వై.వెంకటేశ్, పి.కిషోర్‌కుమార్, ఎం.వెంకటేశ్, కార్యవర్గ సభ్యులుగా ఎం.సతీష్, జి.వేణుగోపాల్, ఎర్రికుమార్, కె.మునికృష్ణయ్య, పి.మునిశంకర్, కె.ఏకాంబరం ఉన్నారు.

ఎస్టీ విభాగం కమిటీ

అధ్యక్షుడిగా ఎ.బాబు, ఉపాధ్యక్షులుగా బి.చెంగల్రాయులు, ఎ.మధు, ప్రధాన కార్యదర్శులుగా పి.కావేరి, బి.శంకర్, పి.పరశురాం, కార్యదర్శులుగా కె.చిన్నబ్బ, పి.కృష్ణయ్య, పి.చెంచయ్య, కె.చిరంజీవి, కె.మురుగేష్, కార్యవర్గ సభ్యులుగా డి.రఘుపతి, ఎం.సుబ్రమణ్యం, ఎస్.రాజేంద్ర, పి.చీరాలు, ఎ.రాజు, కె.చిన్నక్కమ్మ నియమితులయ్యారు.

ఎస్సీసెల్ విభాగం

మండల అధ్యక్షుడిగా ఎం.నాగరాజు, ఉపాధ్యక్షులుగా పి.అమర్‌నాథ్, బాలాజీ, ప్రధాన కార్యదర్శులుగా పి.చెంగల్రాయులు, జి.హేమశేఖర్, పి.జయచంద్ర, కార్యదర్శులుగా ఎ.సతీష్, ఎం.శివ, ఎం.వెంకటేశ్, కె.ఎర్రయ్య, ఎస్.ప్రకాష్, వి.రాజేంద్ర బాబు, కార్యవర్గ సభ్యులుగా ఎం.తురకాణయ్య, ఎ.మునిరత్నం, ఎం.సురేష్, ఎం.మణీంద్ర, ఎం.పృథ్వి, ఎం.నవనీర్‌ను నియమించారు.

వలంటీర్ల విభాగం

మండల అధ్యక్షుడిగా టి.మహీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.మునిరాజ, ఎస్.నాగార్జున, ప్రధాన కార్యదర్శులుగా ఎ.రూపారాణి, డి.నవ్యభాను, వై.లలిత, కార్యదర్శులుగా కె.నరేష్, ఎస్.బాలచంద్రయ్య, కె.ఉమ, వి.వనజ, ఎం.శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులుగా బి.హేమలత, పి.మాధవరెడ్డి, కె.సురేష్, హరి, కె.రాంబాబు, ఎస్.గణేష్‌లను నియమించారు.

సోషల్ మీడియా విభాగం

మండల అధ్యక్షుడిగా కె.దేవరాజులురెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎ.మైసూరారెడ్డి, పి.శేషాచలపతి, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.గణేష్, ఎం.రాము, జి.హేమశేఖర్‌రెడ్డి, కార్యదర్శులుగా జి.చంద్రమోహన్, కె.మోహన్, ఎస్.గురవారెడ్డి, ఎస్.సోమశేఖర్‌రెడ్డి, ఎం.హరికృష్ణ, కార్యవర్గ సభ్యులుగా పి.సుధాకర్, బి.ప్రశాంత్‌రెడ్డి, పి.రవి, వి.రాజశేఖర్, ఎస్.కార్తీక్, పి.గుణశేఖర్‌రెడ్డి, కె.జయచంద్రారెడ్డిని నియమించినట్లు ప్రకటించారు.